www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 5 జూన్ 2024
8 పేజీలు




ఏలూరు
పశ్చిమ గోదావరి

కూటమి క్లీన్‌స్వీప్




- ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో గెలుపు
- 2014 ఫలితాలు జిల్లాలో మరోసారి పునరావృతం
- పోటీ చేసిన ఐదు స్థానాల్లో జనసేన విజయదుందుభి
- మంత్రులు కొట్టు, కారుమూరి ఘోర పరాజయం
- భారీ బందోబస్తు నడుమ సాగిన కౌంటింగ్
- కౌంటింగ్ మధ్యలోనే వెనుదిరిగిన వైసిపి అభ్యర్థులు
- ఆనందోత్సాహాల్లో కూటమి శ్రేణులు


బడేటి చంటి, ఏలూరు


పుట్టా మహేష్‌కుమార్ యాదవ్, ఏలూరు


చింతమనేని ప్రభాకర్ దెందులూరు


శ్రీనివాస్‌వర్మ, నరసాపురం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి


సార్వత్రిక ఎన్నికల్లో రెండు జిల్లాల్లోని 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లోనూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. 2014 ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 స్థానాలు గెలుచుకున్న టిడిపి కూటమి 2024లో అదే ఒరవడి కొనసాగించింది. దీంతో ఉభయగోదావరి జిల్లాలు మరోసారి హాట్‌టాపిక్‌గా మారాయి. ఈసారి ఎవరూ ఊహించని రీతిలో అన్ని స్థానాల్లోనూ గెలుపొందడమేకాకుండా భారీ మెజార్టీలను సొంతం చేసుకోవడం అందరినీ విస్మయానికి గురిచేసింది. పోలవరం, నూజివీడు మినహా ఆది నుంచి అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థుల ఓట్ల దూకుడు సాగింది. నూజివీడు నియోజకవర్గంలో తొలుత వైసిపి అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మెజార్టీలో ఉండగా తర్వాత టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారధి ముందంజలోకి వచ్చి దూసుకుపోయారు. పోలవరంలో జనసేన, వైసిపి మధ్య గెలుపు దోబూచులాడింది. 15 రౌండ్ల వరకూ వైసిపి అభ్యర్థికి పరిస్థితి అనుకూలంగా ఉన్నప్పటికీ ఆఖరు రౌండ్లలో అనూహ్యంగా పుంజుకుని జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు గెలుపొందారు. చింతలపూడిలో తొలుత వైసిపి అభ్యర్థి మెజార్టీలో ఉండగా రెండు, మూడు రౌండ్లలోనే టిడిపి అభ్యర్థి ఆధిక్యత కనబర్చి విజయం సాధించారు. మే 13న జరిగిన ఎన్నికల్లో వైసిపి, టిడిపి కూటమి అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. అయితే మంగళవారం వెలువడిన ఫలితాలు చూస్తే ఓటర్లు కూటమి అభ్యర్థులకు గంపగుత్తగా ఓట్లు వేసినట్లు తేటతెల్లమైంది. అందరిలోనూ ఉత్కంఠ రేపిన ఉండి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజు 56,777 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కూటమి అభ్యర్థులంతా భారీ మెజార్టీతో గెలుపొందడం టిడిపి, జనసేన శ్రేణుల్లో మరింత ఆనందోత్సాహాలను నింపింది. తణుకు టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ రెండు జిల్లాలోనే 72,121 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఏలూరు జిల్లాలోని ఏలూరు నియోజకవర్గంలో బడేటి చంటి గతంలో ఎన్నడూలేని విధంగా 62,388 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. హోరాహోరీగా పోరు సాగిందనుకున్న ఆచంట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఎ ి త ా ని సత్యనారాయణ 26,554 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పాలకొల్లులో నిమ్మల రామానాయుడు మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ కొట్టారు. అంతటితో ఆగకుండా 67,945 భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆది నుంచి పోలవరంలో వైసిపినే గెలుస్తుందని సర్వేలన్నీ తెలిపాయి. ఈ నియోజకవర్గంలో సైతం 7,973 ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు విజయం సాధించడం విశేషం. జనసేన రెండు జిల్లాల్లో పోటీ చేసిన ఐదు స్థానాల్లో గెలుపొందడం జనసేన శ్రేణుల్లో ..6లో



ఉండిలో అంబరాన్నంటిన సంబరాలు


ఎస్.రోషన్‌కుమార్ చింతలపూడి



కొలుసు పార్థసారధి చింతలపూడి


రామాంజనేయులు భీమవరం

మంత్రులు ఘోర పరాజయం..

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తణుకు నియోజకవర్గంలో ఘోర పరాజయం పాలయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలో టిడిపి అత్యధికంగా 72,121 ఓట్లు మెజార్టీ సాధించిన స్థానం ఇదేకావడం విశేషం. దీన్నిబట్టి ఆయనపై ఎంత వ్యతిరేకత జనంలో ఏర్పడిందో అర్థం చేసుకోవచ్చు. మరోమంత్రి కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో దారుణ ఓటమి చవిచూశారు. ఇక్కడ జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ 62,492 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొదటి విడత మంత్రులుగా పని చేసిన ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆళ్ల నాని, ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ రంగనాథరాజు సైతం ఘోర ఓటమి పాలయ్యారు. 2014లో టిడిపి కూటమి ఉమ్మడి జిల్లాలోని అన్ని స్థానాలనూ గెలుచుకుని అధికారం చేపట్టిన విషయాన్ని అంతా మరోసారి గుర్తు చేసుకుంటున్నారు.


పి.ధర్మరాజు, ఉంగుటూరు


బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం


చిర్రి బాలరాజు, పోలవరం


కామినేని శ్రీనివాస్, కైకలూరు


పితాని సత్యనారాయణ ఆచంట


నిమ్మల రామానాయుడు పాలకొల్లు


ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు


రఘురామకృష్ణంరాజు ఉండి


నాయకర్, నరసాపురం

పాలకొల్లులో నిమ్మల హ్యాట్రిక్

ప్రజాశక్తి - పాలకొల్లు

అందరూ ఊహించిన విధంగానే పాలకొల్లు ఎంఎల్ఎగా నిమ్మల రామానాయుడు మూడోసారి వరుసగా ఎన్నికై హ్యాట్రిక్ విజయం సాధించారు. 2014లో ఆయన వైసిపి అభ్యర్థి మేకా శేషుబాబు, ఇండిపెండెంట్ అభ్యర్థి డాక్టర్ బాబ్జిలపై ఘన విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి ఘన విజయం సాధించినా పాలకొల్లులో మాత్రం నిమ్మల దాదాపు 18 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. నేరుగా సిఎం జగన్‌ను విమర్శిస్తూ రాష్ట్రంలో టిడిపిలో కీలక నేత అయ్యారు. ఈసారి ఆయన చంద్రబాబు కేబినెట్‌లో ముందుగా బెర్త్ పొందుతారని అందరూ ఆశిస్తున్నారు. అంతేకాకుండా కీలక శాఖ కూడా ఆయనకు ఇస్తారని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ఉంది. ఎట్టి పరిస్థితుల్లో నిమ్మల రామానాయుడును అసెంబ్లీలో అడుగుపెట్టకుండా జగన్ మిథున్‌రెడ్డిని పలుమార్లు పాలకొల్లు పిలిచి వ్యూహారచన చేశారు. అయినా నిమ్మల వ్యూహం ముందు అవేవీ పని చేయలేదు. విద్యార్థి దశ నుంచి పోరాట పటిమ గల నేతగా నిమ్మలకు అనుభవం ఉంది. యూనివర్సిటీలో లీడర్‌గా ఎన్నికయ్యారు. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి స్థానానికి 2000వ సంవత్సరంలో పోటీ చేసి పరాజయం పాలయ్యారు. తరువాత టిడిపిలో చేరాక పాలకొల్లు మండల అధ్యక్షులుగా అందరి మన్నన పొందారు. డాక్టర్ బాబ్జి 2012లో తాను ఇక అసెంబ్లీకి పోటీ చేయనని ప్రకటించడంతో నిమ్మల తెరపైకి వచ్చారు. అయితే 2014లో టిడిపి టికెట్ బాబ్జికా, నిమ్మలకా అనే తీవ్ర పోటీ జరిగింది. ఆ పోటీల్లో నిమ్మల బి.ఫారం తీసుకోవడంతో డాక్టర్ బాబ్జి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గట్టి పోటీ ఇచ్చారు. అయినా మున్సిపల్ కౌన్సిల్ మొత్తం టిడిపి విజయం సాధించిన నేపథ్యంలో నిమ్మల తన వ్యూహంతో టిడిపి కౌన్సిలర్లను మచ్చిక చేసుకుని లీడర్‌గా ఎదిగారు. 2014-19 మధ్య పాలకొల్లుకు రూ.600 కోట్ల నిధులు తెచ్చి శభాష్ అనిపించుకున్నారు. పాలకొల్లులో పుష్కరాలు లేకపోయినా పుష్కర నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. తన తండ్రి పేరున ధర్మారావు ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రతినెలా వికలాంగులు, వృద్ధులకు బియ్యం, నిత్యవసరాలు గత 20 సంవత్సరాలుగా అందిస్తున్నారు. బాధ్యతలు అందుకొని శభాష్ అనిపించుకుంటున్నారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకలుగా చేయడానికి రూ.12.5 కోట్లు నిధులు మంజూరు చేయించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ నిధులు ఖర్చు చేయడానికి వైసిపి కష్టపడవలసి వచ్చింది. పాలకొల్లుకు రూ.15 కోట్ల ఖర్చుతో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు. వీటి పైప్‌లైన్ పనులు పూర్తి చేయడానికి వైసిపికి నాలుగు సంవత్సరాలు పట్టింది. పాలకొల్లు పట్టణం టిడ్కో గృహాలకు అర్హత లేకపోయినా నాటి కేంద్ర పట్టణ శాఖ మంత్రి వెంకయ్య నాయుడు, నాటి సిఎం చంద్రబాబులను పట్టుకొని రూ.500 కోట్లు నిధులు తెచ్చి ప్రతి వారం పర్యవేక్షిస్తూ గృహాలు నిర్మించారు. 2019లో 1856 గృహాలకు పూజలు చేసి తాళాలు ఇచ్చారు. అయితే మిగిలిన పని పూర్తి చేయకుండా కేవలం రంగులు మార్చి మరో 705 మందికి వైసిపి తాళాలు ఇచ్చింది. గతంలో ఎవరూ చేయని విధంగా పాలకొల్లు మెయిన్ రోడ్‌ను కోటి రూపాయల ఖర్చుతో విస్తరించారు. వైసిపి గద్దెనెక్కాక అన్న క్యాంటీన్‌లను రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన పాలకొల్లులో గత 1200 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్న క్యాంటీన్ నిర్వహించారు. శ్మశాన వాటికను మెయింటైన్ చేయాలని శ్మశానంలో అర్ధరాత్రి పడుకుని దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించారు. వరదల్లో అధికారులు వెళ్లలేకపోయినా 'నిమ్మల.. నేను ఉన్నాను' అంటూ నిత్యావసరాలు అందించారు. కరోనా సమయంలో అర్ధరాత్రి సైతం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధితులకు అండగా ఉన్నారు. కరోనా బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు ఇచ్చి ఆదుకున్నారు. జగన్‌ను విమర్శిస్తున్నప్పుడు, ఆందోళనలు చేస్తున్నప్పుడు ఆయన ఇంటిని పలుమార్లు పోలీసులు చుట్టుముట్టినా పోరాట పటిమ విడిచిపెట్టలేదు. ప్రజలకు చేరువ కావడంతో నిమ్మల పాలకొల్లులో ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు.

పాలకొల్లు నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.అర్జున్ రావ్ కొలుకులూరి	కాంగ్రెస్	1945
2. ఏలియా కొల్లాబత్తుల	బిఎస్‌పి	461
3.గుడాల గోపీ	వైసిపి	45169
4. నిమ్మల రామానాయుడు	టిడిపి	1,13,114
5. పొలిశెట్టి శివకృష్ణ	పిరమిడ్	271
6. బెజవాడ తులసీరావ్	జై భారత్	116
7. అనంత నాగభూషణం	స్వతంత్ర	63
8. కొటికలపూడి ప్రదీప్	స్వతంత్ర	64
9. జల్లా వాసు	స్వతంత్ర	68
10. తానేటి చిన అబ్బులు	స్వతంత్ర	45
11. తానేటి ప్రసాద్	స్వతంత్ర	66
12. నల్లి రాజేష్	స్వతంత్ర	74
13. పాలపర్తి జాన్సన్	స్వతంత్ర	421
14. వసంతల డివి.సురేష్	స్వతంత్ర	137
15. సలాడి శ్రీ రామ మూర్తి	స్వతంత్ర	259
నోటా		900

నరసాపురంలో నాయకర్ విజయకేతనం

ప్రజాశక్తి - నరసాపురం

నియోజకవర్గంలో 1,70,448 ఓట్లు ఉన్నాయి. మే 13వ తేదీన 169 పోలింగ్ బూత్‌ల్లో జరిగిన ఎన్నికల్లో 1,43,855 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1,563 కలిపి 14,5418 ఓట్లు లెక్కింపు చేపట్టారు. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకూ జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ముందంజలో ఉన్నారు. ప్రతి రౌండ్‌లోనూ ఆయనకు పోటీ లేకుండా వన్ సైడ్‌గా విన్ అయ్యారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కూడా నాయకర్ ముందంజలో ఉన్నారు. 14 టేబుల్స్‌లో ఇవిఎంలు, 4 టేబుల్స్‌లో పోస్టల్ బ్యాలెట్ 13 రౌండ్లలో లెక్కించారు. ఇవిఎంలో జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌కు 93,041 ఓట్లు, వైసిపి అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజుకు 44,945, కాంగ్రెస్ అభ్యర్థి కానూరి బుజ్జికి 1883, బహుజన సమాజ్ వాద్ బందెల రాజేంద్రప్రసాద్ 413, భారత చైతన్య యోజన అభ్యర్థి ఆకుల వెంకటస్వామి 539, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థి కొల్లి సత్య నాయకర్‌కు 1169, జాతీయ జనసేన అభ్యర్థి పాలెపు సత్య నాయకర్‌కు 339, జై భీం రావు అభ్యర్థి పోతురాజు యాకోబ్ 372, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బుర్రా రామకృష్ణకు 425, స్వతంత్ర అభ్యర్థి కంచన వెంకట రమేష్ 295, స్వతంత్ర అభ్యర్థి గాది రవి 226, నోటాకు 1208 ఓట్లు ఇవిఎంల ద్వారా వచ్చాయి.

తణుకు నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1. కారుమూరి నాగేశ్వరరావు	వైసిపి	57,426
2. ఆరిమిల్లి రాధాకృష్ణ	టిడిపి	1,29,547
3.కడలి రామారావు	కాంగ్రెస్	2,422
4.ఆకుమర్తి ధనంజయ్	బిఎస్‌పి	1427
5.సాకా సురేష్	జైభీం రావు	378
6.సజ్జా మురళీకృష్ణ	స్వతంత్ర	173
7.పుప్పాల కుమారి	స్వతంత్ర	90
8.మామిశెట్టి మోహన్ ఆజీ	స్వతంత్ర	95
9.కోడూరి మెహర్ చైతన్య	స్వతంత్ర	162
10.రాపేటి రమణబాబు	స్వతంత్ర	149
11.కరుటూరి సుబ్బారావు	స్వతంత్ర	901
12.చిట్టూరి సత్యనారాయణ	స్వతంత్ర	60
13.కుసంపూడి రామచంద్రరావు	స్వతంత్ర	216
నోటా		1722

భారీ మెజార్టీతో ఆరిమిల్లి విజయకేతనం

ప్రజాశక్తి - తణుకు

తణుకులో ఆరిమిల్లి రాధాకృష్ణ మరోసారి విజయదుందుభి మోగించారు. 2013లో రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ సమైక్యాంధ్ర ఉద్యమం, పాదయాత్ర ద్వారా ప్రజలతో కలిసి నడుస్తూ, టిడిపిని పటిష్టం చేస్తూ సమైక్యాంధ్ర ఆవశ్యకతను గురించి ప్రజలను చైతన్యం చేశారు. టిడిపి శ్రేణులతో కలిసి అప్పటి తణుకు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పాదయాత్ర ద్వారా తెలుసుకున్నారు. 2014 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేయడానికి చంద్రబాబు అవకాశం ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి 2019 వరకూ కూడా నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు ఒక ప్రణాళికాబద్ధంగా పరిష్కరించి, ఇచ్చిన హామీలు అమలు చేసి తణుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపారు. 2014కు ముందు బడుగు, బలహీనవర్గాల కాలనీలకు కనీసం అందుబాటులో లేని రోడ్లను చంద్రబాబు సహకారంతో వారి కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించి నియోజకవర్గంలో వంద శాతం సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. 2014-19 వరకు టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అటు అభివృద్ధి, ఇటు సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందించారు. ప్రధానంగా పట్టణంలో ప్రధాన రహదారిని విస్తరించడం, తణుకు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో మూడుసార్లు నిలపడం జరిగింది. అయితే 2019లో ఆరిమిల్లి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. గత ఐదేళ్లలో ప్రతిపక్ష నాయకుడిగా కార్యకర్తలకు, నాయకులకు భరోసా కల్పిస్తూ అందుబాటులో ఉన్నారు. అధికార పార్టీ అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేశారు. టిక్కెట్ ప్రకటించక ముందే నియోజకవర్గంలో ఆయన చేసిన పాదయాత్ర ద్వారా అధిష్ఠానం ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమాన్నీ సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు దగ్గరయ్యారు. కార్యకర్తలతో పాటు ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పేరుపెట్టి పలకరించడం ఆయన ప్రత్యేకత.

2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆరిమిల్లి రాధాకృష్ణ, ఆయన సతీమణి కృష్ణతులసి, తనయుడు నిఖిల్‌రత్న నియోజకవర్గంలో ప్రచారంలో పెద్దఎత్తున పర్యటించి ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందారు.

టిడిపి శ్రేణుల సంబరాలు

ఉండి: టిడిపి కూటమి మెజారిటీ స్థానాలను సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో టిడిపి శ్రేణులలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించగా ఉండి మండలం పాందువ్వ గ్రామంలో టిడిపి, వైసిపి మధ్య స్వల్ప ఘర్షణ చోటు చేసుకోవడంతో స్థానిక టిడిపి నాయకులు ముదుండి సురేంద్ర వర్మ(ఎంపిటిసి) రెండు పార్టీల వారిని వారించడంతో ఘర్షణ సద్దుమణిగింది. అంతకుముందు పాందువ్వ గ్రామంలోని సచివాలయానికి పసుపు రంగును టిడిపి నాయకులు వేసి తమ ఆనందాన్ని వెల్లబుచ్చుకున్నారు.

మొగల్తూరు : మండలంలోని గ్రామాల్లో టిడిపి, జనసేన శ్రేణులు మంగళవారం విజయోత్సవం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మలు భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో ఆయా గ్రామాల్లోని ఆ పార్టీ శ్రేణులు, నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. పలుచోట్ల కేకులు కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆచంట: ఆచంట నియోజకవర్గంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించారు. భీమవరం విష్ణు క్యాంపస్ కౌంటింగ్ కేంద్రం వద్ద మంగళవారం ఉదయం నుంచి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రౌండ్ రౌండ్‌కి టిడిపి కూటమి ఆధిపత్యం కనపరచడంతో వైసిపి నేతల్లో నిరుత్సాహం నెలకొంది. విజయం సాధించామని తెలియగానే ఆ పార్టీ అభ్యర్థులు విజయ చిహ్నం చూపి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.

పెనుగొండ: ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఊహించిన దాని కంటే కూటమి ఎక్కువ సీట్లు సాధించి ఘన విజయం సాధించటంతో టిడిపి శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ సుమారుగా 26,554 ఓట్లు మెజారిటీతో గెలుపొందడంతో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్

వైసిపి అభ్యర్థి కంభం విజయరాజుపై 26,972 ఆధిక్యతతో గెలుపు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నియోజకవర్గంలో టిడిపి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ విజయం సాధించారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజుపై 26,972 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన గెలుపొందారు. చింతలపూడి ప్రజలు టిడిపికే పట్టం కట్టారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా గెలుపొందిన సొంగా రోషన్‌కుమార్ 2014 నుంచి చింతలపూడి నియోజకవర్గంలో మిషన్ హోప్ ద్వారా సేవా కార్యక్రమలు చేస్తూ నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మిషన్ హోప్ ద్వారా తన టీమ్‌ను పంపించి సహాయం అందించారు. ఆయన 2019లో ఎంఎల్ఎ టిక్కెట్ ఆశించారు. కాని టిడిపి అధిష్టానం కర్ర రాజారావుకు టిక్కెట్ కేటాయించినా రోషన్‌కుమార్ నిరాశ పడలేదు. ఆయన సేవా కార్యక్రమలు ఆపలేదు. 2024లో చాలామంది ఎంఎల్ఎ టిక్కెట్ కోసం ప్రయత్నించారు. సొంగా రోషన్‌కుమార్‌ను చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ప్రకటించడం, ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రకటించడం జరిగిపోయాయి. టిక్కెట్ ప్రకటించిన దగ్గర నుంచి గెలుపుపై కాకుండా ఎంత మెజారిటీ వస్తుందనే దానిపై చర్చ నడిచిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత సొంగా రోషన్‌కుమార్ విజయానికి దోహదపడిందని చెప్పొచ్చు. వైసిపి హయాంలో నియోజకవర్గంలో రోడ్లు, డ్రెయినేజీలు, పట్టణంలో సెంట్రల్ లైటింగ్, చింతలపూడి ఎత్తిపోతల రైతులను పట్టించుకోకపోవడం ఆ ప్రభుత్వంపై వ్యతిరేకత టిడిపికి అనుకూలంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజు బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసినప్పుడు పలు ఆరోపణలు ఎదుర్కొవడం కూడా టిడిపికి కలిసొచ్చింది. ఇరు పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. కంభం విజయరాజు బలమైన ప్రత్యర్థి కావడంతో గట్టి పోటీ తప్పలేదు. మొదట్లో సొంగా రోషన్‌కుమార్‌కి గట్టి పోటీ ఇచ్చినట్లు కనిపించినా ఆ తరువాత ఆధిక్యం విషయంలో విజయరాజు వెనుకబడుతూ వచ్చారు. సొంగా రోషన్‌కుమార్ నామినేషన్ తిరస్కరించాలని వైసిపివారు ఆర్‌ఒకు ఫిర్యాదు చేశారు. ఇరువురు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేశారు. కంభం విజయరాజు గెలుపు కోసం భారీ ఎత్తున డబ్బు ఖర్చు చేశారని ఆరోపణలు ఉన్నాయి. పోలింగ్ రేపు అనగా రాత్రి రాత్రికి డ్వాక్రా గ్రూపులకు ఒక్కో గ్రూపునకు రూ.ఐదు వేలు ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. చివరికి చింతలపూడి నియోజకవర్గ ప్రజలు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్‌కు పట్టం కట్టారు. అయితే సొంగా రోషన్‌కుమార్ విజయావకాశాలపై రూ.కోట్లలో బెట్టింగ్ జరిగిందనే వార్తలు కూడా వినిపించాయి. నియోజకవర్గంలో టిడిపి గెలిస్తే రూ.లక్ష, ఓడిపోతే రూ.1.50 లక్షలు అని బెట్టింగులు కూడా జరిగాయి. చివరకు సొంగా రోషన్‌కుమార్ విజయం సాధించారు.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.ఉన్నమట్ల రాకడ ఎలీజా	కాంగ్రెస్	4958
2.కంభం విజయరాజు	వైసిపి	92360
3.సొంగా రోషన్‌కుమార్	టిడిపి	120126
4.వెంకట చైతన్య లక్కపాము	బిఎస్‌పి	1076
5.ఎస్తేరు రాణిముప్వల	స్వతంత్ర	2077
6.కలపాల ప్రసాద్	స్వతంత్ర	189
7.తొర్లపాటి శ్రీనివాసరావు	స్వతంత్ర	168
8.పచ్చిగోళ్ల జాన్‌ధర్మరాజు	స్వతంత్ర	316
9.నోటా		4121

ఏలూరులో బడేటి చంటిదే గెలుపు

ఆళ్ల నానిపై విజయం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎగా బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గెలుపొందారు. అయితే ఇక్కడ చంటి గెలుపునకు ఆయన వ్యక్తిగత ఇమేజ్ కన్నా గత ఎంఎల్ఎ ఆళ్ల నానిపై, ముఖ్యమంత్రి జగన్ విధానాలపై ఉన్న వ్యతిరేకతే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. మాజీ ఎంఎల్ఎ బడేటి బుజ్జి సోదరుడిగా ఆయనకు గుర్తింపు ఉంది తప్పితే గతంలో ఎంఎల్ఎగా పని చేసిన అనుభవం గాని, గొప్ప సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు గాని, ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర గాని చంటికి లేవనే చెప్పొచ్చు. మాజీ ఎంఎల్ఎ బడేటి బుజ్జి మరణం తర్వాత ఏలూరు నగరంలో టిడిపి పగ్గాలు అధిష్టానం ఆయనకు అప్పగించింది. ఆ సమయంలో టిడిపి ఏలూరులో మరో బలమైన అభ్యర్థి లేరనే చెప్పొచ్చు. ఈ పరిస్థితుల్లో ఐదేళ్లుగా టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పని చేస్తూ వచ్చారు. ఎన్నికల సమయంలో ఏలూరు టిక్కెట్ జనసేన నేత రెడ్డిఅప్పలనాయుడు ఆశించారు. కాని టికెట్ టిడిపికి కేటాయించడంతో మొదట్లో కొంత అలిగి వ్యతిరేకత చూపించినా తర్వాత అధిష్టానం చొరవతో సద్దుమణిగి తెలుగుదేశానికి సపోర్ట్ చేశారు. వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత టిడిపి గెలుపునకు ప్రధాన భూమిక పోషించిందని చెప్పొచ్చు. వైసిపి ఎంఎల్ఎ ఆళ్ల నాని ప్రజలకు అందుబాటులో ఉండారని ఒక పేరు ఉండిపోయింది. సామాన్యులు ఎంఎల్ఎను కలవాలంటే కష్టమని, ఎవరికీ ఆయన అంత సులభంగా అపాయింట్‌మెంట్ ఇవ్వరనే ప్రచారం ఉంది. అంతేకాక స్థానిక సమస్యల విషయంలో ఆయనపై తీవ్ర అసంతృప్తి ఉంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు సమకూర్చటంలో ఆయన విఫలం చెందారు. ఎన్నోసార్లు విద్యార్థి సంఘాలు ఆ విషయంపై ఆయనకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఎక్కడా ఆ ప్రయత్నం చేసినట్లుగా కనిపించలేదు. అలాగే ఏలూరు శివారు పోణంగిలో నిర్మించిన టిడ్కో ఇళ్లు గత ఐదేళ్లుగా లబ్ధిదారులకు అందలేదు. నిర్మాణాలు పూర్తయి చివరి దశలో ఉన్న ఆ ఇళ్లల్లో పిచ్చి మొక్కలు నిలిచిపోయి ఎందుకు పనికిరాకుండా పోయే పరిస్థితి ఉన్నప్పటికీ వాటిని లబ్ధిదారులకు అందించడంలో ఆయన విఫలం చెందారు. టిడ్కో ఇళ్ల కోసం అప్పులు చేసి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు నేటికీ ఇల్లు అందకపోగా వడ్డీలు కడుతూనే ఉన్నారు. ఈ విషయంలో లబ్ధిదారుల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. అంతేకాకుండా అధికారంలోకి రాగానే తెలుగుదేశం నాయకుల ఇళ్లు కూలగొట్టించటం, ఇటీవల ఫ్లాష్ సంస్థ నిర్వహిస్తున్న అశోక్ నగర్ శ్మశాన వాటికలోని షెడ్లు కూలకొట్టించడం వంటివి ఆయనపై తీవ్ర వ్యతిరేకతను తీసుకొచ్చాయి. ఇది టిడిపికి కలిసొచ్చింది. అలాగే ఎంఎల్ఎ ఆళ్ల నాని మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారాల్లో తీవ్రంగా జోక్యం చేసుకోవడం, కార్పొరేటర్లకు ఎటువంటి అధికారాలు లేకుండా పోవడం, వారిలో నెలకొన్న తీవ్ర అసంతృప్తి కూడా టిడిపికి కలిసొచ్చింది. సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న ఏలూరు నగరాన్ని కార్పొరేషన్‌గా మార్చేందుకు తీవ్ర కృషి చేసిన ఆళ్ల నాని ఆ తర్వాత కార్పొరేషన్ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందారు. నగరంలో ఎక్కడ చూసినా మురికి, చెత్తకుప్పలు, బురదతో నిండిపోయిన డ్రెయినేజీలు, ఇరుకుగా ఉన్న రోడ్లు చూసి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అంతేకాకుండా ఏలూరు చుట్టుపక్కల ఉన్న ఏడు పంచాయతీలను ఏలూరు కార్పొరేషన్‌లో విలీనం చేయడం ద్వారా ఆ పంచాయతీ ప్రజలకు ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు పెరిగాయి తప్పితే ఎలాంటి ఉపయోగం కనిపించలేదు. ఆ ఏడు పంచాయతీల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా ఆళ్ల నాని విఫలమయ్యారు. పైగా ఏడు పంచాయతీల్లో సుమారు పది వేల జాబ్ కార్డులు కోల్పోయిన ఉపాధి హామీ కూలీలు నేడు పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంది. ఇలా తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా ఇక్కడ బడేటి చంటి గెలుపునకు వ్యక్తిగత ఇమేజ్ కన్నా వైసిపిపై, ఆళ్ల నానిపై ఉన్న తీవ్ర అసంతృప్తి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్	వైసిపి	49174
2.అందుగుల రతన్ కాంత్	బిఎస్‌పి	552
3.బడేటి రాధాకష్ణయ్య (చంటి)	టిడిపి	111562
4.అల్లూరి సత్యనారాయణ రాజు	పిరమిడ్	613
5.జోషిలా ములగల	జై భారత్	99
6.బండి వెంకటేశ్వరరావు	సిపిఐ	604
7.మత్తే బాబి	రిపబ్లిక్	1770
8.షేక్ హుస్సేన్	రిఫార్మ్స్	66
9.జి.నాగఉమామహేశ్వరరావు	స్వతంత్ర	130
10.ఎన్.ప్రసన్న కుమార్	స్వతంత్ర	81
11.ఎంఎం.నాయుడు	స్వతంత్ర	65
12.పిట్ట ధనుంజయ కుమార్	స్వతంత్ర	62
13.పోలిశెట్టి తులసిరామ్	స్వతంత్ర	48
14.రాజనాల శ్రీనివాసరావు	స్వతంత్ర	163
15.నోటా		1256

పోలవరంలో జనసేన విజయ ఢంకా

తెల్లం రాజ్యలక్ష్మిపై చిర్రి బాలరాజు గెలుపు

ప్రజాశక్తి - టి.నరసాపురం

జిల్లాలో ఏకైక గిరిజన నియోజకవర్గంగా ఉన్న పోలవరంలో రసవత్తరంగా సాగిన అసెంబ్లీ అభ్యర్థుల ఎన్నికల పోటీలో ఎంఎల్ఎగా జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు విజయ ఢంకా మోగించారు. వైసిపి అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మిపై విజయం సాధించారు. అధికార వైసిపి నుంచి తెల్లం రాజ్యలక్ష్మి పోటీ చేయగా జనసేన నుంచి చిర్రి బాలరాజు, కాంగ్రెస్ అభ్యర్థిగా దువ్వేల సృజనతో పాటు మొత్తం 12 మంది పోటీ దారులుగా ఉన్నారు. ఐతే ప్రధాన పోటీ మాత్రం వైసిపి, జనసేన మధ్యే సాగింది. ఇక ఇద్దరి మధ్య జరిగిన హోరాహోరీ పోరులో తెల్లం రాజ్యలక్ష్మిపై చిర్రి బాలరాజు విజయకేతనం ఎగరవేశారు. బాలరాజు గెలుపునకు అన్ని సానుకూల అంశాలు ఉన్నట్లు ముందునుంచి ఊహాగానాలు వినిపించాయి. దీనికి తోడు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకత, స్థానిక ఎంఎల్ఎ తెల్లం బాలరాజుపై నియోజకవర్గంలో ఉన్న అసంతృప్తి జ్వాలలు, కూటమి అండ చిర్రి బాలరాజు విజయానికి దోహదపడ్డాయి. ఇక వైసిపిలో నాలుగు సార్లు ఎంఎల్ఎగా పనిచేసిన తెల్లం బాలరాజు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, దీంతో ప్రజలతో పాటు సొంత పార్టీలో కూడా బాలరాజుపై వచ్చిన తీవ్ర వ్యతిరేకత వల్ల ఆయనకు బదులు ఆయన సతీమణి తెల్లం రాజ్యలక్ష్మిని పోటీలోకి దించినా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆమెకు ఓటమి తప్పలేదని విశ్లేషకులు అంటున్నారు. రాజ్యలక్ష్మి ఓటమికి భర్త బాలరాజుపై ప్రజల్లో ఉన్న అసంతృప్తే కారణమని పలువురు అంటున్నారు. వ్యక్తిగత ఆరోపణలు ఎలా ఉన్నా వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే ధీమాతో ఎన్నికల బరిలో దిగిన తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి భార్యాభర్తలు ఓటమి కూడగట్టుకోవాల్సివచ్చిందని, సంక్షేమ పథకాలు ఏమాత్రం గెలుపుపై ప్రభావం చూపలేక పోయాయని పలువురు చెప్పుకుంటున్నారు. నాలుగు సార్లు ఎంఎల్ఎగా గెలిచిన బాలరాజుపై నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, ఒకానొక దశలో మళ్లీ తెల్లం బాలరాజుకు పోలవరం సీటు ఇస్తే విజయవకాశాలు లేవని పెద్ద ఎత్తున చర్చ సాగడంతో ఆ పార్టీలో కొందరు అధిష్టానం వద్ద కరాఖండిగా చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి అంటిపెట్టుకున్న బాలరాజుపై ఉన్న సింపతితో అధిష్టానం బాలరాజు భార్య రాజ్యలక్ష్మికి సీటు కేటాయించారు. ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయిన రాజ్యలక్ష్మి ఓటమి పాలయ్యారు.


చిర్రి బాలరాజు గెలుపునకు కలిసొచ్చిన కూటమి మద్దతు


సామాన్య గిరిజన కుటుంబానికి చెందిన చిర్రి బాలరాజు జనసేనను నమ్ముకుని ఉండడంతో 2019లో జనసేన సీటు దక్కించుకున్నారు. గెలుపు ఓటములపై ఎటువంటి అంచనాలు లేకుండానే బరిలోకి దిగిన ఆయన అప్పుడు తక్కువ ఓట్లతో ఓటమి పాలయ్యారు. అయితే వైసిపిని అధికారం నుంచి దించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేతతో పొత్తు పెట్టుకుని కూటమిగా ఏర్పడ్డారు. పొత్తులో భాగంగా రాష్ట్రంలో సీట్ల కేటాయింపులో పోలవరం నియోజకవర్గంలో కరాటం రాంబాబు సహకారంతో జనసేన ఎంఎల్ఎ అభ్యర్థిగా చిర్రి బాలరాజుకు సీటు కేటాయించారు. సీటు కేటాయింపులో కూటమిలో టిడిపి నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొవాల్సి వచ్చింది. అయితే కూటమి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పనిచేయడం జనసేన అభ్యర్థికి కలిసొచ్చింది. అదేవిధంగా వైసిపి ప్రభుత్వంపై ఉద్యోగుల్లో నెలకొన్న వ్యతిరేకత కూటమికి కలిసొచ్చిందని చెప్పవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాలతో సహా కూటమికి మద్దతు తెలపడం, ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక ఎంఎల్ఎపై వ్యతిరేకత ఉన్న ఓటర్లు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు కూడా కూటమికి మద్దతుగా నిలిచి జనసేనకు విజయాన్ని కట్టబెట్టారని రాజకీయ పెద్దలు చెప్పుకుంటున్నారు.


వైసిపిపై ప్రభావం చూపని సంక్షేమ పథకాలు


నియోజకవర్గంలో నాలుగు సార్లు ఎంఎల్ఎగా పనిచేసిన తెల్లం బాలరాజుపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆయనకు బదులు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆయన సతీమణి రాజ్యలక్ష్మికి ఎంఎల్ఎ సీటు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు విజయానికి దోహదపడతాయని భావించిన వైసిపి ఓటర్ల చేతిలో భంగ పడక తప్పలేదు. ప్రభుత్వం ఎన్ని పథకాలు ఇచ్చినా నియోజకవర్గంలో అభివృద్ధి లేకపోవడం, అధికార ఎంఎల్ఎ అభివృద్ధిని పట్టించుకోకపోవడం, నిర్వాసితుల సమస్యలు గాలికి వదిలేయడంతో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఇద్దరూ భార్యాభర్తలు కావడంతో ఎంఎల్ఎపై ఉన్న వ్యతిరేకతతో వైసిపి అభిమానులు కూడా జనసేన కూటమికి మద్దతుగా నిలిచారని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.


అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.తెల్లం రాజ్యలక్ష్మి	వైసిపి	93,518
2.మడకం వెంకటేశ్వరరావు	బిఎస్‌పి	1,875
3.సృజన దువ్వేల	కాంగ్రెస్	3,568
4.ఉకె మంగమ్మ	యువతరం	916
5.చిర్రి బాలరాజు	జనసేన	1,01,453
6.మడకం వెంకటేశ్వరరావు	గోండ్వానా	918
7.మొడియం శ్రీనివాసరావు	ఆదివాసీ	577
8.కాక కృష్ణ	స్వతంత్ర	3708
9.బాడిస బొజ్జిదొర	స్వతంత్ర	495
10.ఎం.సూర్యచంద్రరావు	స్వతంత్ర	2049
11.సరియం రామ్మోహన్	స్వతంత్ర	3811
12.సరియం సూరమ్మ	స్వతంత్ర	510
13.నోటా		5611



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న అంజిబాబు (భీమవరం)



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న పితాని సత్యనారాయణ (ఆచంట)



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న సొంగా రోషన్‌కుమార్ (చింతలపూడి)



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న రఘు రామకృష్ణంరాజు (ఉండి)



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఆరిమిల్లి రాధాకృష్ణ (తణుకు)



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బొలిశెట్టి శ్రీనివాస్ (తాడేపల్లిగూడెం)



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ధర్మరాజు (ఉంగుటూరు)



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న బడేటి రాధాకృష్ణ (చంటి) : ఏలూరు



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కొలుసు పార్థసారధి (నూజివీడు)


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న చింతమనేని ప్రభాకర్ (దెందులూరు)


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న చిర్రి బాలరాజు (పోలవరం)


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న నాయకర్ (నరసాపురం)


ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కామినేని శ్రీనివాస్ (కైకలూరు)


మహేష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రోషన్‌కుమార్


విజయ దరహాసం..


జిల్లాలో కూటమి విజయఢంకా మోగించి చారిత్రాత్మక విజయం సొంతం చేసుకుంది. 14 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించింది. దీంతో ఆయా అభ్యర్థులు, పార్టీల శ్రేణులు విజయోత్సాహంతో సంబరాలు జరుపుకుంటున్నారు.



చింతమనేని విజయదరహాసం



విక్టరీ సింబల్ చూపుతున్న బడేటి రాధాకృష్ణ (చంటి)


విజయోత్సాహంలో ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్



హ్యాట్రిక్ కొట్టేశా.. నిమ్మల


విజయోత్సాహంలో సొంగా రోషన్ కుమార్


గెలుపు అనంతరం అభివాదం చేస్తున్న కొలుసు పార్థసారధి


విజయానందంలో రఘురామకృష్ణంరాజు, బొలిశెట్టి


ఏలూరు కౌంటింగ్ సెంటర్ వద్ద జనసందోహం


విజయ దరహాసంతో వెళ్తున్న బొలిశెట్టి శ్రీనివాస్


పాలకొల్లులో టిడిపి శ్రేణుల బైక్ ర్యాలీ

రెండు జిల్లాల్లో కౌంటింగ్ జరిగిందిలా..

ఏలూరులో..

భీమవరంలో..


కౌంటింగ్‌ను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్


స్ట్రాంగ్ రూమ్ తలుపులు తెరిపిస్తున్న కలెక్టర్


కౌంటింగ్‌ను తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్


సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్


ఏలూరు కేంద్రంలో ఓట్ల లెక్కింపు



కౌంటింగ్‌ను తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్




పోస్టల్ బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్తున్న సిబ్బంది


ఏలూరు కేంద్రంలో ఓట్ల లెక్కింపు


ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉన్న సిబ్బంది


ఇవిఎం బాక్సులతో సిబ్బంది


ఓట్లు లెక్కిస్తున్న సిబ్బంది



పోస్టల్ బ్యాలెట్ బాక్సును తెరుస్తున్న సిబ్బంది

నిరాశతో వెనుతిరిగిన నేతలు..




చాట్రాయిలో టిడిపి శ్రేణుల సందడి

దెందులూరు అభివృద్ధికి బాటలు

టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి చింతమనేని

ప్రజాశక్తి - దెందులూరు

దెందులూరు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేసిందే టిడిపి. నేను పదేళ్ళ ఎంఎల్‌ఎగా ఉన్న సమయంలో నాణ్యమైన రహదారులు నిర్మించాను. ఏలూరు - పోతునూరు, కొమటిలంక, పెదపాడు, పెదవేగి, దెందులూరు మండలాల్లో రోడ్లను విస్తరించడంతో పాటు, నాణ్యమైన రహదారులు నిర్మించాం. అనేక వంతెనలు నిర్మించాం. ప్రజలకు కోట్లలో రుణాలు అందించాం. అభివృద్ధి అంటే ఏంటో చూపించాం. రైతులకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాం. గోదావరి, కృష్ణా జలాలను అనుసంధానం చేసి రైతులకు ఖరీఫ్, రబీలో నీరు అందించాం. పోలవరంపై పట్టిసీమ నిర్మించి దెందు లూరు, పెదవేగి మండలాల్లో వేలాది ఎకరాలకు నీరు సమృ ద్ధిగా అందించాం. కొల్లేరు ప్రజ లకు రహదారులు, చెరు వుల తవ్వకానికి ఎన్నో చర్యలు చేపట్టాం. అయితే ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అర్థించడంతో ఆ గాల్లో ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ఐదేళ్లలో అభి వృద్ధి శూన్యం. జరిగిన మోసాన్ని ప్రజలు గ్రహించారు. అందుకే ఈసారి టిడిపికి పట్టం కట్టారు. చంద్ర బాబు దార్శనికుడు అని ప్రజ లు గ్రహించారు. ఆయన రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నిలపగలడు.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.కొఠారు అబ్బయ్య చౌదరి	వైసిపి	81021
2.ఆలపాటి నరసింహమూర్తి	కాంగ్రెస్	1607
3.చింతమనేని ప్రభాకర్	టిడిపి	107287
4.నేతల రమేష్‌బాబు	బిఎస్‌పి	1602
5.చిలుకులూరి ప్రభాకరరావు	జాతీయ జన	143
6.ఆముదాలపల్లి ప్రసాద్	పిరమిడ్	68
7.ఎం.అశోక్‌కుమార్ చౌదరి	స్వతంత్ర	74
8.అలగ రవికుమార్	స్వతంత్ర	69
9.కొనకళ్ల శ్రీనివాసరావు	స్వతంత్ర	40
10.చెరుకూరి శ్రీరామ్మూర్తి	స్వతంత్ర	126
11.పిఎస్‌విఎస్‌ఆర్.వరప్రసాద్	స్వతంత్ర	70
12.నూతి నాగరాజు	స్వతంత్ర	75
13.నూతి రవీంద్రగౌడ్	స్వతంత్ర	143
14.పజపచ్చిగోళ్ల జాన్ ధర్మరాజు	స్వతంత్ర	167
15.పల్లి రమేష్	స్వతంత్ర	254
16.నోటా		1920

కూటమి క్లీన్‌స్వీప్

(మొదటి పేజీ నుంచి)

ఆనందోత్సాహాలు నింపాయి. కూటమి విజయంతో జిల్లావ్యాప్తంగా జనసేన, టిడిపి కార్యకర్తల సంబరాలు మిన్నంటాయి. ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు, ఉండి మండలం పాందువ్వలోనూ టిడిపి, వైసిపి మధ్య చిన్నపాటి ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

భారీ బందోబస్తు మధ్య కౌంటింగ్

గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ బందోబస్తు మధ్య ఎన్నికల కౌంటింగ్ సాగింది. ఎక్కడికక్కడే భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు ఐదారు కిలోమీటర్ల ముందే చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ పాస్ ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లనిచ్చారు. మిగిలిన వారిని గేటు బయట కూడా ఉండనీయలేదు. కౌంటింగ్ కేంద్రాలకు దూరంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేసి సమాచార శాఖ ద్వారా మాత్రమే కౌంటింగ్ వివరాలు అందించారు.

మధ్యలోనే వెనుదిరిగిన వైసిపి అభ్యర్థులు

ఉదయం ఎనిమిది గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభమైంది. 15 నిముషాల తర్వాత ఇవిఎం ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొదటి రౌండ్ నుంచి టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులు ముందంజలో కొనసాగారు. దీంతో వైసిపి అభ్యర్థులు కౌంటింగ్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే బయటికి వెళ్లిపోయారు. గెలుపు దిశగా కొనసాగుతున్నామని తెలిశాక కొంతమంది టిడిపి అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకున్న పరిస్థితి నెలకొంది. జగన్ అరాచక పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పారంటూ గెలిచిన కూటమి అభ్యర్థులు మాట్లాడారు.

పితాని విజయకేతనం

ప్రజాశక్తి - ఆచంట

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసిపికి చుక్కలు చూపించారు. ఆచంటలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణ విజయకేతనం ఎగురవేశారు. మాజీ మంత్రి, వైసిపి అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజుపై గెలుపొంది సత్తా చాటారు. ఎన్నడూ లేని విధంగా రంగనాథరాజుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోయింది. రాష్ట్ర మంత్రిగా పనిచేసినా సమస్యల పరిష్కారంలో విఫలం కావడం, ప్రధాన సమస్యలైన అయోధ్యలంక, పుచ్చలంక వారధి నిర్మాణం చేపట్టకపోవడం, ప్రజా వ్యతిరేక విధానాలు, నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలు మార్పు కోరుకున్నారు. ముఖ్యంగా యువత కూటమికి అండగా ఉండడంతో అత్యధిక మెజార్టీ సాధించారు. ఆచంట నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ, రాంపుల్లో జరిగిన ఇసుక దందా పార్టీలో గ్రూపు తగాదాలు, వైసిపికి నష్టం కలిగించాయి. ముఖ్యంగా టిడిపిలో మహిళలను ఆకర్షించే విధంగా మేనిఫెస్టోలో పథకాల ద్వారా టిడిపి విజయకేతనం ఎగురవేసింది. వివరగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా వైసిపికి మైనస్‌గా మారింది. ముఖ్యంగా కొత్తగా వచ్చిన యువ ఓటర్ల సంఖ్య 4 వేల వరకూ ఉండడంతో అత్యధిక శాతం యువత కూటమి వైపు మొగ్గు చూపారు. 2019 ఎన్నికల్లో రంగనాథరాజుపై సుమారు 13,083 ఓట్ల మెజార్టీతో పితాని ఓటమి పాలు కాగా ఈ ఎన్నికల్లో రంగనాథరాజుపై విజయం సాధించి తన ప్రతీకారాన్ని తీర్చుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 1,80,017 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 88,881 మంది, మహిళలు 91,132 మంది, ఇతరులు నలుగురు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లు 1,49,048 కాగా పురుషులు 73,024 మంది, మహిళలు 76,022 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 82.80 శాతం ఓట్లు నమోదయ్యాయి.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.ఆలూరి చిన్నారావు	బిఎస్‌పి	1543
2.చెరుకువాడ శ్రీరంగనాథరాజు	వైసిపి	58848
3.ఎన్‌వి.సత్యనారాయణ	కాంగ్రెస్	1872
4.పితాని సత్యనారాయణ	టిడిపి	85402
5.అల్లాడి భాస్కరరావు	చేతివృత్తుల ఐక్యవేదిక	275
6.కాకి శ్యాంకుమార్	జై భీమ్‌రావు	215
7.వెలగల శ్రీనివాస్‌రెడ్డి	జైభారత్	270
8.రామోజు పూర్ణ చంద్రశేఖర్	స్వతంత్ర	150
9.చికిలే రత్నరాజు	స్వతంత్ర	297
నోటా		1673

ఉంగుటూరు ఎంఎల్‌ఎగా ధర్మరాజు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉంగుటూరు ఎంఎల్‌ఎగా జనసేన అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు చారిత్రాత్మక విజయ బావుటా ఎగురవేశారు. ఆయన సమీప ప్రత్యర్థి వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు)ను ధీటుగా ఎదుర్కొని చారిత్రాత్మక గెలుపును తన ఖాతాలో వేసుకోవడం గమనార్హం. 2014 ఎన్నికల్లో వాసుబాబుకు ధర్మరాజు మద్దతు తెలిపి పనిచేశారు. 2019లో టిడిపి వైపు చేరిన ధర్మరాజు లయన్స్ క్లబ్, అనేక సమాజ సేవా కార్యక్రమాలతోపాటు ఆయన తండ్రి శ్రీలక్ష్మీనారాయణ పేరున ట్రస్టు ఏర్పాటు చేసి ద్వారకాతిరుమల కాలినడకన వెళ్లే యాత్రికులకు భోజనం, విశ్రాంతి వసతి కల్పించి అందరి మన్ననలూ పొందారు. డెల్టా, లంక గ్రామాల్లో తాగునీటి సమస్య వస్తే సొంత ట్యాంకర్ ద్వారా దాహార్తిని తీర్చిన ధర్మరాజు సేవా గుణానికి ఓటర్లు కృతజ్ఞతా భావంగా గెలుపించుకున్నారు. 2019 ఎన్నికల్లో జనసేనకు వచ్చిన ఓటు బ్యాంకును కాపాడుకుంటూ క్రియాశీలక సభ్యత్వాలు చేర్పించడంలో ఏలూరు జిల్లాలోనే ఆయన ముందంజలో ఉండడం, ప్రతి గ్రామంలో కార్యక్రమాలకు హాజరై కార్యకర్తలు, అభిమానులకు ధర్మరాజు తలలో నాలుకలా, ప్రజల మదిలో స్థానాన్ని సంపాదించుకోవడం వల్లే ఎంఎల్‌ఎగా తొలిసారి గెలుపొందారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రభావం, చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షత కూటమి అభ్యర్థి విజయానికి దోహద పడ్డాయి. ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించారు. వైసిపి ప్రభుత్వ విధానాలు, బెదిరింపులు, వేధింపులకు విసుగెత్తిన ఓటర్లు కూటమిని గెలిపించారని ధర్మరాజు వెల్లడించారు. ఉద్యోగుల వ్యతిరేకత కొంత వరకూ ధర్మరాజు విజయానికి దోహదకారి అయ్యాయి. దేశ విదేశాల్లో ఉన్నవారిని స్వగ్రామాలకు రప్పించి వాళ్లతో ఓట్లు వేయించుకోవడంలో కూటమి సఫలమైంది. ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని సాధించి నియోజకవర్గంలో కమ్మ, కాపు సామాజిక తరగతులతో పాటు క్షత్రియ సామాజిక తరగతి కూడా బలమైన వర్గంగా మారిందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.పాతపాటి హరికుమార్ రాజు	కాంగ్రెస్	3,130
2.పుప్పాల శ్రీనివాసరావు	వైసిపి	63,949
3.బుంగా ఏసు	బిఎస్‌పి	1,302
4.పత్సమట్ల ధర్మరాజు	జనసేన	1,08,894
5.పెదపూడి ధర్మరాజు	జాతీయ జనసేన	643
6.పెరుమాళ్ల మురళీకృష్ణ	పిరమిడ్	224
7.పొట్ల ధర్మరాజు	నవరంగ	1,070
8.నేకూరి ఆశీర్వాదం	స్వతంత్ర	223
9.నల్లమిల్లి శంకరరావు	స్వతంత్ర	300
10.పుట్టా కుమార్	స్వతంత్ర	237
11.పుప్పాల శ్రీనివాసరావు	స్వతంత్ర	257
12.బాతు నాగేశ్వరరావు	స్వతంత్ర	289
13.నోటా		2,105

నరసాపురంలో నాయకర్ గెలుపు

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం నియోజకవర్గం ఎంఎల్‌ఎగా బొమ్మిడి నాయకర్ గెలుపొందారు. మే 13న జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ముదునూరి ప్రసాద్‌రాజు, జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మధ్య పోటీ నెలకొంది. 2019 ఎన్నికల్లో ముదునూరి ప్రసాద్‌రాజు చేతిలో నాయకర్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పటి నుంచి జనసేనలో కొనసాగుతూ, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రేజ్, చంద్రబాబు ఆశీస్సులు దండిగా ఉండడం నాయకర్‌కు కలిసొచ్చింది. టిడిపి, జనసేన, బిజెపి కలిసిపోటీ చేయడం వల్ల, వైసిపి వ్యతిరేక ఓట్లు చీలలేదు. బిసి, ఒసి సామాజిక తరగతుల మద్దతు నాయకర్ గెలుపునకు బాగా పని చేశాయి. టిడిపి మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి చేరాయి. గత ఎన్నికల్లో నాయకర్ ఓడిపోవడంతో ఈసారి నాయకర్‌ను గెలిపించుకోవాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. నాయకర్ గెలుపు కోసం జనసేన నాయకులు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ(చిన్నా), టిడిపి నరసాపురం ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి రామ్మోహన్ నాయుడు, మాజీ ఎంఎల్‌సి ఛైర్మన్ ఎంఎ షరీఫ్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్ కృషి చేశారు. వైసిపిపై, ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాద్‌రాజుపై వ్యతిరేకత నాయకర్‌కు కలిసొచ్చిన అంశాలు. బొమ్మిడి నాయకర్ గెలుపు కోసం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నరసాపురంలో బహిరంగ సభ నిర్వహించారు.

ప్రసాద్‌రాజు ఓటమికి కారణాలు: ప్రసాద్‌రాజు ఓటమికి పలు కారణాలు ఉన్నాయి. జిల్లా కేంద్రం నరసాపురం నుంచి భీమవరం తరలిపోవడంతో ప్రసాద్‌రాజుపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. నరసాపురం మండలం సరిపల్లికి వచ్చిన మెడికల్ కాలేజీ పాలకొల్లు నియోజకవర్గం దగ్గులూరు తరలిపోవడంతో ప్రజలతో పాటు విద్యార్థుల నుంచి వ్యతిరేకత వచ్చింది. ప్రసాద్‌రాజుపై అసంతృప్తి ఉన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు సైతం చివరి నిమిషంలో కూటమిలో చేరిపోయారు. ఓటర్లకు నగదు పంపిణీ విషయంలో కొందరు నాయకులు చేతి వాటం చూపించారు. పట్టణంలోని చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టారని వ్యాపారులంతా ప్రసాద్‌రాజుకు వ్యతిరేకంగా మారారు. నరసాపురం నియోజకవర్గంలోని ఒక సామాజిక తరగతికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, ఆ సామాజిక తరగతికి చెందిన నేతలు వ్యతిరేకంగా పనిచేశారు.

నరసాపురం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
ముదునూరి ప్రసాదరాజు	వైసిపి	44378
బొమ్మిడి నాయకర్	జనసేన	94116
కానూరి యుబికె ప్రసాద్(బుజ్జి)	కాంగ్రెస్	1915
బండెల రాజేంద్ర ప్రసాద్	బిఎస్‌పి	420
అకుల వెంకట స్వామి	బిసివై పార్టీ	540
కొల్లి నాయకర్	నవరంగ కాంగ్రెస్	1172
పాలెపు నాయకర్	జాతీయ జనసేన	343
పోతురాజు యాకోబు	జై భీమ్‌రావ్ భారత్	372
బుర్రా రామకృష్ణ	పిరమిడ్	425
కాంచన వెంకట రమేష్	స్వతంత్ర	295
గాడి రవి	స్వతంత్ర	226
నోటా		1216

నూజివీడులో పార్థసారథిదే గెలుపు

ప్రజాశక్తి - ముసునూరు

నూజివీడు ఎంఎల్‌ఎగా టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారథి విజయం సాధించారు. వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావుపై 12,221 మెజార్టీతో గెలుపొందారు. వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, జనసేన పొత్తు నూజివీడులో టిడిపి గెలుపునకు సానుకూల అంశాలుగా మారాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వైసిపి హయాంలో నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేయడం, ఖాతాలో నగదు జమ చేయడం తప్ప అభివృద్ధి లేదనే అభిప్రాయం నియోజకవర్గ ప్రజల్లో ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నూజివీడు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలతో పాటు టౌన్‌లో కూడా రోడ్లు అధ్వానంగా ఉండడం, వైసిపి హయాంలో అవి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకపోవడం ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపేలా చేశాయి. పట్టణ పరిధిలో టిడ్కో ఇళ్ల పంపిణీ చేయకపోవడం, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి, నూజివీడు రూరల్ మండలాల్లో ఇళ్ల స్థలాల పంపిణీలో పలు సమస్యలు, సక్రమంగా తాగు, సాగు నీరందించక పోవడం, కార్పొరేషన్ నిధులు, పంచాయతీ రాజ్ నిధులు దారి మళ్లడం, నూజివీడు టౌన్ పరిధిలో గత 30 ఏళ్ల క్రితం ఉన్న రోడ్లు ఎలా ఉన్నాయో.. నేడు అదేవిధంగా ఉండడం, అభివృద్ధి లేకపోవడం వంటివి టిడిపికి సానుకూలంగా మారాయి. అలాగే స్థానిక నేతల్లో అసమ్మతి గ్రూపు వారు కొందరు వేరే పార్టీలోకి చేరడంతో పాటు ఎన్నికల సమయంలో వైసిపి అభ్యర్థి గెలుపునకు కృషి చేయకపోవడం కూడా టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కొలుసు పార్థసారధి గెలుపునకు ఉపయోగపడిందని చెప్పొచ్చు. అదేవిధంగా జనసేన పార్టీ పొత్తుతో ఆ ఓట్లు పార్థసారధి విజయానికి ఎంతో సహకరించాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.కొలుసు పార్థసారధి	టిడిపి	107303
2.చలిగంటి వెంకటేష్	బిఎస్‌పి	1286
3.మరీదు కృష్ణ	కాంగ్రెస్	2389
4.ఎంవిపిఅప్పారావు	వైసిపి	95082
5.పాము రవీంద్రనాథ్	రిఫార్మ్	437
6.ఎస్‌విఎస్.పూర్ణచంద్రరావు	జా జనసేన	178
7.ఆముదాల ఇస్సాకు	స్వతంత్ర	98
8.కొలుసు కమలలక్ష్మి	స్వతంత్ర	115
9.బి.శివసత్యనారాయణ	స్వతంత్ర	115
10.ఎం.శ్రీనివాసరావు	స్వతంత్ర	226
11.నోటా		2757

ఉండి మళ్లీ టిడిపిదే

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి నియోజకవర్గంలో టిడిపి మరోసారి విజయం సాధించింది. ఆ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజు 56,777 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కౌంటింగ్ ప్రారంభమైన మొదటి నుంచి టిడిపి తన హవాను కొనసాగించింది. ఈ నియోజకవర్గంలో టిడిపి, వైసిపి, ఆల్ ఇండియా, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల మధ్య హోరాహోరా పోటీ కొనసాగింది.

అభ్యర్థిత్వమే అనూహ్యం..

జిల్లాలో తొలి దఫాలో ప్రకటించిన సీట్లలో ఉండి ఒకటి. సిట్టింగ్ ఎంఎల్ఎ రామరాజు అభ్యర్థిత్వాన్నే అప్పట్లో ఖరారు చేశారు. దీంతో ఆయన తన ప్రచారంలో వేగం పెంచారు. అయితే అనంతరం జరిగిన అనూహ్య పరిణామాల నేపథ్యంలో కనుమూరు రఘురామకృష్ణం రాజు పేరుని అధిష్టానం ఖరారు చేశారు. నామినేషన్ దాఖలు నుంచి కూటమి పార్టీ శ్రేణుల బలప్రదర్శనతో ఎన్నికల గోదాలో అడుగు పెట్టిన రఘురామకృష్ణం రాజు ప్రచారం పూర్తయ్యే వరకు వెనుదిరిగి చూడలేదు. టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజులు రఘురామకృష్ణంరాజు వెంట ప్రతి విషయంలో కలిసికట్టుగా ఓటర్ల ముందుకెళ్లి అత్యధిక శాతం ఓటర్ల మద్దతు కూడగట్టారు. ఇచ్చిన సీటు త్యాగం చేసిన మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజు టిడిపి జిల్లా అధ్యక్షుని హోదాలో ప్రచారం నిర్వహించారు. రఘురామకృష్ణంరాజుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని రఘురామకృష్ణంరాజు గెలుపునకు కృషి చేశారు. ఈ నియోజకవర్గం టిడిపికి కంచుకోట. 1983 నుంచి జరిగిన ఎన్నికల్లో ఒకసారి మినహా మిగిలిన అన్ని పర్యాయాలు ఉండి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థులే విజయం సాధించారు. ఈ ఘనతను తిరిగి సొంతం చేసుకుంది. ఈ కోటను పదిలం చేసుకునేందుకు టిడిపి మరోమారు అభ్యర్థి మార్పు ప్రయోగం ఫలించింది. గత ఎన్నికల్లో సిట్టింగ్ ఎంఎల్ఎ అభ్యర్థిని మార్చినట్లే ఈసారి కూడా అదే ప్రయోగం చేసి సక్సెస్ అయింది. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు, ఆక్వా రైతులకు కరెంట్ యూనిట్ ధర రూ.1.50 పైసలు అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు కూటమికి అనుకూలంగా ఓట్లు వేశారు. ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన ప్రజలు, మహిళల ఓట్ల సంఖ్య అనూహ్యంగా టిడిపికి వేయడంతో టిడిపి గెలిచిందని చెప్పవచ్చు. రఘురామకృష్ణంరాజు తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

వైసిపి ఓటమికి కారణాలు..

వైసిపి అభ్యర్థి పివిఎల్ నరసింహరాజు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర నిర్వహించి నరసింహరాజును గెలిపించాలని ప్రచారం చేశారు. పలు గ్రామాల్లో వివిధ రోడ్ షో కార్యక్రమాలు భారీగా నిర్వహించినా కేడర్‌లో సమన్వయలోపం వల్ల అనుకున్న లక్ష్యాన్ని అందుకోలేకపోయారు. వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లినా ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువైంది.

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.కనుమూరు రఘురామకృష్ణంరాజు	టిడిపి	1,16,902
2. పెన్మెత్స వెంకటలక్ష్మీ నరసింహరాజు	వైసిపి	60,125
3. మల్లిపూడి షర్మిల	బిఎస్‌పి	1140
4. వెంకట గోపాల కృష్ణంరాజు వేగేశ్న	కాంగ్రెస్	1157
5. అల్లూరి సతీష్ చంద్రకుమార్	పిరమిడ్	114
6. కడియం సూరిబాబు	సోషలిస్ట్ జనశక్తి	381
7. రవివర్మ ముదుండి	అఖిల్ భారతీయ జనసంఘ్	95
8. పి.శివరామరాజు	నీతి నిజాయితీ	169
9. కలవపూడి శివ	ఫార్వర్డ్ బ్లాక్	13260
10. కూనపరాజు.వి.కృష్ణంరాజు	స్వతంత్ర	109
11. ప్రేమకుమార్ దిద్ల	స్వతంత్ర	117
12. శివ గాజుల(కోలమూరు శివ)	స్వతంత్ర	185
13. సతీష్ రాజు దండు	స్వతంత్ర	381
నోటా		1607

అంబరాన్నంటిన సంబరాలు..

ప్రజాశక్తి - ఉండి

టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో టిడిపి ఉండి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు టీన్మార్ డప్పులు, బాణాసంచా కాల్పులతో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కరిమెరక నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ చరిత్రలోనే భారీ మెజారిటీ టిడిపి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజుకి రావడం ఆనందదాయకమని అన్నారు. యువత అధిక సంఖ్యలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కళ, కర్రి జయలక్ష్మి శ్రీనివాస్, పెద్దింటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో అంజిబాబు విజయఢంకా

ప్రజాశక్తి - భీమవరం టౌన్

మున్సిపల్ ఎలక్షన్‌లో కౌన్సిలర్‌గా పోటీ చేయమంటే గతంలో ముఖం చాటేసిన పులపర్తి రామాంజనేయులు ఎవరూ ఊహించని రీతిలో మూడోసారి జనసేన భీమవరం నియోజవర్గం ఎంఎల్ఎగా 67,924 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో నియోజకవర్గ ప్రజలు అంజిబాబును సుడిగాడిగా అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే ఆయన గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేస్తారని అనుకున్నారు కానీ అప్పటికప్పుడు ఆయన ఎందుకనో వెనకడుగు వేశారు. 2009లో ఎవరూ ఊహించనట్టుగా కాంగ్రెస్ అధిష్టానం నుంచి రాజశేఖర్ రెడ్డి హయంలో టికెట్ తెచ్చుకుని, ఎంఎల్ఎగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం రాష్ట్ర విభజన జరగడంతో కాంగ్రెస్ కనుమరుగైంది. ఈ నేపథ్యంలో టిడిపి నుంచి టికెట్ తెచ్చుకుని రెండోసారి ఎంఎల్ఎగా అంజిబాబు గెలిచారు. మూడోసారి 2019లో టిడిపి తరపున ఎంఎల్ఎగా పోటీ చేసినప్పటికీ స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చిన అంజిబాబు చంద్రబాబు అరెస్టుతో జరిగిన టిడిపి ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. మరోపక్క ఎన్నికలు సమీపించడంతో భీమవరం నుంచి గతంలో ఓటమిపాలైన పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారని జనసేన సైనికులు, నాయకులు భావించారు. అయితే ఇక్కడ పార్టీలో వర్గ బేధాలు ఎక్కువగా ఉన్నాయని పవన్ దృష్టికి వెళ్లడంతో పవన్ వేరే వ్యక్తిని జనసేన తరపున పోటీ చేయించి గ్రంధి శ్రీనివాసులను ఓడించి, ప్రతీకారాన్ని నెగ్గించుకోవాలని పవన్ ధృడమైన నిర్ణయం తీసుకున్నారు. దీంతో రెండు పర్యాయాలు ఎంఎల్ఎగా చేసినప్పటికీ ఎటువంటి మచ్చాలేకపోవడం, సౌమ్యుడుగా ముద్ర ఉండటంతో అంజిబాబును స్వయానా ఇంటికి వచ్చి, పవన్ పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇచ్చారు. దీంతో ఒకపక్క టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు ఒకటిగా ఎన్నికల్లో ప్రచారం చేసి అంజిబాబు విజయానికి పాటుపడ్డారు.

అంజి బాబు భారీ మెజార్టీకి కారణం..

అంజిబాబు భారీ మెజార్టీకి గ్రంధి శ్రీనివాస్ హయాంలో ఆ నాయకులు చేసిన తప్పిదాలే కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత గ్రంధి శ్రీనివాస్ కొంతమంది ప్రజాదరణ లేని నాయకులను వెంటబెట్టుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావడం కూడా కారణమని భావిస్తున్నారు. ఇదే విషయమై గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచాయతీల్లో సర్పంచిగా గెలుస్తారు. కానీ పంచాయతీ ఎలక్షన్‌లో టిడిపి సానుభూతిపరులు అక్కడ గెలుపొందడం, అలాగే అన్నా కోడేరులో స్వయంగా ఎంఎల్ఎ వర్గానికి సహకారం అందించినప్పటికీ అక్కడున్న మాజీ సర్పంచి వేరే వ్యక్తిని సర్పంచిగా నిలబెట్టి ఎల్‌విఎన్ పురం గ్రామంలో కూడా ప్రజాదరణ ఉన్న వ్యక్తిని కాదని వేరే వ్యక్తికి సర్పంచిగా పోటీ చేసేందుకు ఎంఎల్ఎ మద్దతిచ్చారు. దీనికి తోడు ఎంపిటి గ్రామ పక్కనే ఉన్న మరో గ్రామం కూడా టిడిపి సానుభూతిపట్లే గెలుపొందటం, తర్వాత ఎంఎల్ వారిని పార్టీలకు ఆహ్వానించడం అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆ నాయకులు ఆ సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు, దీంతోనే పార్టీకి తీవ్ర నష్టం జరిగినట్లు ప్రజలు, వైసిపి అభిమానులు చెబుతున్నారు.

గ్రంధి శ్రీనివాస్ ఓటమికి వివాదాలే కారణమా ?

గ్రంధి శ్రీనివాస్ ఎంఎల్ఎగా గెలిచిన తర్వాత వైసిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు మధ్య జరిగిన వివాదాలు ముఖ్యంగా పంచాయతీ ఎన్నికల సందర్భంగా మత్స్యపురిలో జరిగిన వివాదంలో కొంతమంది భీమవరంలో కేసులు ఉన్న వ్యక్తులు మత్స్యపురి వెళ్లి పెద్ద ఎత్తున వివాదం సృష్టించడంతో ఆ సమయంలో వైసిపికి పెద్ద నష్టమే జరిగింది. దీనికి తోడు అదే మండలంలో నవుడూరు గ్రామంలో ఒక వివాదాస్పదమైన స్థలాన్ని వైసిపి నాయకుడు కొనుగోలు చేయడంతో ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు భీమవరం నుంచి సుమారు 50 మందికిపైగా వ్యక్తులు వెళ్లి అక్కడ కొంతమందిని గాయాలపాలు చేయడంతో అక్కడే ఉన్న బిసి వర్గం బొగ్గు మంది. దీంతో చేసిందేమీ లేక కొంతమందిపై కేసులు పెట్టించినప్పటికీ ఇది కూడా ఎంఎల్ఎకు నష్టాన్ని తెచ్చి పెట్టింది. అంతేకాకుండా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ గ్రంధిపై చేసిన వ్యాఖ్యలకు, ప్రెస్ మీట్ పెట్టి కౌంటర్ ఇవ్వాల్సింది పోయి, యువగళం పాదయాత్రపై దాడి చేయించి, అక్కడితో ఆక్కుండా ఎంతోమంది నాయకులుపై అక్రమ కేసులు, అత్యాయత్నం కేసులు నమోదు చేయించారని ఆరోపణలతో నియోజకవర్గంలో పెద్ద దుమారమే రేగింది. దీంతో టిడిపి నాయకులు ఆ సమయంలో ఊరిని వదిలి ఇతర ప్రాంతాల్లో తలదాచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో గ్రంధిని ఎలాగైనా ఓడించాలి, లేకపోతే తమ రాజకీయ భవిష్యత్తు కష్టమే అనే భావలోకి కొంతమంది రాజకీయ నాయకులు భావించారని బోగట్టు. దీనికి తోడు గతంలో ఎన్నడూ లేనివిధంగా వెనకాల ఉన్న చోటా నాయకులు ఆగడాలు పెరిగిపోయాయని, ఏమైనా వైసిపిని, గ్రంధి వర్గాన్ని అడ్డుకోవాలనే లక్ష్యంతో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేయడంతోనే అంజిబాబు భారీ మెజార్టీ వచ్చిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

భీమవరం నియోజకవర్గం

అభ్యర్థి పేరు	పార్టీ	ఓట్లు
1.అంకెం సీతారామ్	కాంగ్రెస్	3205
2.గ్రంధి శ్రీనివాస్	వైసిపి	62,662
3.బుర్రే రాచర	బిఎస్‌పి	1037
4.అల్లూరి శ్రీనివాసరాజు	పిరమిడ్	269
5.కడియం రామాంజనేయులు	జాతీయజన	631
6.దండు శ్రీనివాసరాజు	ఫార్వర్డ్ బ్లాక్	219
7.పేపేటి వద్ది కాసులు	బిసివై	272
8.పేరిచర్ల రామాంజనేయులు	నవరంగ్ కాం	1503
9.బస్వాని పవన్ కుమార్	జై భీంరావ్	574
10.పులపర్తి రామాంజనేయులు	జనసేన	1, 28,701
11.ఏడుకొండలు	స్వతంత్ర	388
12.గుగ్గిలపు రామకృష్ణ	స్వతంత్ర	143
13.సిహెచ్‌కెకె.పద్మావతి	స్వతంత్ర	131
14.మండవ నాగేశ్వరరావు	స్వతంత్ర	240
15.మెహార్ మనోహార్.పి	స్వతంత్ర	231
నోటా		1199

కొనసాగిన వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - నరసాపురం

సమ్మర్‌లో శిక్షణా తరగతులకు ఇంత ఉత్సాహంతో పాల్గొనడం అభినందనీయమని, విద్య వల్ల వినయం, సంస్కారం వస్తుందని విజయలక్ష్మి కంటి ఆసుపత్రి ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ దువ్వూరి సాంబమూర్తి అన్నారు. నరసాపురం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా విజయలక్ష్మి కంటి ఆసుపత్రి ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ దువ్వూరి సాంబమూర్తి శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ 'సర్వేంద్రియానం నయనం ప్రధానం' నయనాలకు తగిన జాగ్రత్తలు, దృష్టిలోపం రాకుండా ఉండటానికి మంచి పౌష్టికాహారం ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని, యోగాసనాలు చేయాలని, ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రంథాలయంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గ్రంథాలయ అధికారిణిని అభినందించారు. పిల్లలు వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తదనంతరం మున్సిపల్ స్కూల్ హెచ్ఎం నాగలక్ష్మి స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ, రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ క్రాఫ్ట్‌లో శిక్షణ, కేరమ్స్, గేమ్స్ ఆడించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సుధీర్ మోహన్, సూర్యం బాబు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులు గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో జరిగాయి.

ఒకపక్క ఉత్కంఠ.. మరోపక్క నిశ్శబ్దం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ భీమవరం పట్టణంలో నెలకొంది. దీంతో పట్టణంలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఆంక్షలతో భీమవరం ఏ రోడ్డు చూసినా నిశ్శబ్దాన్ని తలపిస్తుంది. మంగళవారం ఓట్ల కౌంటింగ్‌లో భాగంగా పోలీసులు కఠినమైన ఆంక్షలు విధించారు. ఎస్ఆర్‌కెఆర్ కళాశాల, బివి రాజు కళాశాల కౌంటింగ్ కేంద్రాల వద్ద కిలోమీటర్ మేర భారీకేట్లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పట్టణంలో షాపులు కూడా తెరవద్దని ఆదేశాలు జారీ చేయడంతో దేవర పట్నం రహదారులు నిర్మానుష్యంగా మారాయి.

కౌంటింగ్ కేంద్రాల నుంచి వెనుతిరిగిన గ్రంధి, కొట్టు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లాలో కూటమి అభ్యర్థులు హవా కొనసాగడంతో కౌంటింగ్ కేంద్రాల నుంచి వైసిపి నాయకులు ఒక్కొక్కరిగా వెను తిరిగారు. మంగళవారం ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలకు ఉత్సాహంగా వెళ్లిన ప్రజాప్రతినిధులకు ఓటర్లు షాకిచ్చారు. ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో జరుగుతున్న తాడేపల్లిగూడెం నియోజవర్గం ఓట్ల కౌంటింగ్‌లో జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ నాలుగవ రౌండ్‌లో 28 వేలకుపైగా లీడింగ్‌లో ఉండడంతో మంత్రి కొట్టు సత్యనారాయణ వెనకంజలో ఉన్నారు. దీంతో ఆయన కౌంటింగ్ కేంద్రం నుంచి సుమారు 10:45 నిమిషాలకి వెళ్లిపోయారు. భీమవరం నియోజకవర్గానికి చెందిన జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు(అంజి బాబు) ఐదో రౌండ్‌కి 2 వేలకుపైగా మెజార్టీ రావడంతో ప్రభుత్వ విప్పు గ్రంధి శ్రీనివాస్ సుమారు 10:40కి కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఇప్పటికే జనసేన, టిడిపి, బిజెపిలు లీడింగ్‌లో కొనసాగుతున్నాయి.

ప్రధాన సెంటర్లు, రహదారులు నిర్మానుష్యం

ప్రజాశక్తి - పెనుమంట్ర

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్, విపరీతమైన ఎండల కారణంగా మంగళవారం ఉదయం నుంచి ప్రధాన సెంటర్లు, గ్రామాల్లోని వీధులు పూర్తిగా నిర్మానుష్యం అయ్యాయి. ఎక్కడికక్కడ ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు ఎక్కడికక్కడ మోహరించారు. పలు సెంటర్లలో మైకుల్లో పోలీసు వారు కౌంటింగ్ వేళ ప్రజలు పాటించవలసిన జాగ్రత్తలు గురించి హెచ్చరికలు జారీ చేస్తూ పూర్తి ఫలితాలు వెల్లడించాయి.

పశ్చిమలో టిడిపి కూటమి హవా



ఏలూరు ఎంపీగా ఎన్నికైనట్లు ధ్రువీకరణపత్రం అందుకుంటున్న పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్ (టిడిపి)

జిల్లాలో క్లీన్ స్వీప్
తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురంలో జనసేన
ఉండి, పాలకొల్లు, తణుకు, ఆచంటలో టిడిపి విజయం కైవసం
వైసిపికి ఘోర పరాజయం

ప్రజాశక్తి - భీమవరం

2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి హవా కనబరిచింది. 2014 ఎన్నికల్లో సాధించిన విజయాన్ని రిపీట్ చేసి పశ్చిమగోదావరి జిల్లాలో అన్ని స్థానాలను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్ని స్థానాల్లో గెలుపొందిన అభ్యర్థులు భారీ మెజారిటీలు సొంతం చేసుకున్నారు. వైసిపి ఘోర పరాజయం పాలైంది. కనీసం జిల్లాలో ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. 2019 ఎన్నికల్లో జిల్లాలో విజయ ఢంకా మోగించిన వైసిపి ఈ సార్వత్రిక ఎన్నికల్లో పరాజయాన్ని మూట కట్టుకుంది. గెలుపొందిన కూటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు విజయోత్సవాల్లో మునిగి సంబరాలు చేసుకున్నారు. 2019లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన ఎన్నికల్లో 15 స్థానాలకు 13 ఎంఎల్ఎ స్థానాలను వైసిపి, పాలకొల్లు, ఉండి స్థానాలను టిడిపి కైవసం చేసుకున్నాయి. రెండు ఎంపీ స్థానాలను వైసిపి కైవసం చేసుకుంది. అయితే జిల్లాల పునఃవిభజనలో భాగంగా ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానంగా జిల్లా ఏర్పాటైంది. ఈ స్థానాలకు ఇటీవల సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ జరిగింది. దీనిలో భాగంగా బివి.రాజు కళాశాలలో ఆచంట, పాలకొల్లు, తణుకు, నరసాపురం, ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం జరిగింది. జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూములు తెరిచారు. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, 8:30 గంటలకు ఇవిఎంలలో లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. కౌంటింగ్ ప్రక్రియకు ముందస్తు ఏర్పాట్లు పగడ్బందీగా చేయడంతో ఎటువంటి ఆలస్యం జరగలేదు. కౌంటింగ్ ప్రక్రియ అంతా సజావుగా సాగింది. అయితే ప్రతి అసెంబ్లీ స్థానంలో 15 నుంచి 18 రౌండ్లలో విభజించి కౌంటింగ్ ప్రక్రియ జరిగింది. కూటమి అభ్యర్థులు ఈ సార్వత్రిక ఎన్నికల్లో తమ హవాను కొనసాగించారు. ప్రతి రౌండ్‌లో వైసిపిపై టిడిపి ఆధిక్యత కొనసాగింది. తణుకులో 2,34,575 మంది ఓటర్లు ఉండగా 1,94,869 ఓట్లు పోలయ్యాయి. దీనిలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణకు 1,29,547 ఓట్లు వచ్చాయి. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కారుమూరి వెంకట నాగేశ్వరరావుకు 57,426 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి కడలి రామారావుకు 2,422 ఓట్లు లభించాయి. నోటాకు 1,722 ఓట్లు పడగా, 101 ఓట్లు రిజెక్ట్ అయ్యాయి. పోస్టల్ బ్యాలెట్‌కు 2204 లభించాయి. సుమారు 72,121 మెజార్టీతో రాధాకృష్ణ గెలుపొందారు. ఆచంటలో 1,80,17 ఓటర్లు ఉండగా 1,50,547 ఓట్లు పోలయ్యాయి. దీనిలో టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణకు 85,402 ఓట్లు, వైసిపి అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు 58,848 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్‌వివిఎస్.సత్యనారాయణకు 1,872 ఓట్లు పడ్డాయి. పోస్టల్ బ్యాలెట్‌కు 1,503 ఓట్లు, 1,673 ఓట్లు నోటాకు పడ్డాయి. టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణ 26,554 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పాలకొల్లులో 19,5057 మంది ఓటర్లు ఉండగా 1,63,213 ఓట్లు పోలయ్యాయి. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడుకు 1,13,114 ఓట్లు, వైసిపి అభ్యర్థి గుడాల గోపీకి 45,169, కాంగ్రెస్ అభ్యర్థి కె.అర్జున్‌రావుకు 1,945 ఓట్లు పడ్డాయి. పోస్టల్ బ్యాలెట్‌కు 2,294 ఓట్లు, నోటాకు 919 ఓట్లు పడ్డాయి. టిడిపి అభ్యర్థి నిమ్మల రామానాయుడు 67,945 మెజారిటీతో విజయం సాధించారు. నరసాపురంలో 1,70,448 ఓటర్లు ఉండగా 1,45,418 ఓట్లు పోలయ్యాయి. దీనిలో జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌కు 94,116 ఓట్లు, వైసిపి అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు 44,378 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఉదయ్‌భాస్కర్‌కు 1,915 ఓట్లు లభించాయి. పోస్టల్‌బ్యాలెట్‌కు 1,563 ఓట్లు, నోటాకు 1216 ఓట్లు పడ్డాయి. జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ 49,738 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఉండిలో టిడిపి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు 56,707, భీమవరంలో జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు 66,039, తాడేపల్లిగూడెంలో బొలిశెట్టి శ్రీనివాస్ 61,510 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

మీడియా సెంటర్ వద్ద నిరసన

బివి.రాజు కళాశాలలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ వద్ద మీడియా ప్రతినిధులు నిరసన తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి అధికారులు సమాచారాన్ని ఆలస్యంగా పంపించడంతో నిరసనకు దిగారు. ఈ నేపథ్యంలో డిపిఆర్‌ఒ నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆయన సమస్యను జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని జిల్లా ఎన్నికల అధికారి హామీ ఇవ్వడంతో మీడియా ప్రతినిధులు ఆందోళన విరమించారు.

సోమవరప్పాడులో ఘర్షణ

ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దెందులూరు నియోజకవర్గం సోమవరప్పాడు గ్రామంలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ తలెత్తింది. దెందులూరు ఎంఎల్ఎగా చింతమనేని ప్రభాకర్ గెలుపొందిన నేపథ్యంలో టిడిపి శ్రేణులు గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో వైసిపి శ్రేణులు ఎదురు పడటంతో వివాదం తలెత్తింది. ఇరు గ్రూపులు ఘర్షణ పడగా వైసిపి వైస్ ఎంపిపి వేమూరి జితేంద్రకుమార్ ఇంటిపై రాళ్లతో దాడి చేసినట్లు గృహస్తులు ఆరోపిస్తున్నారు. టిడిపి కార్యకర్తలు ఆ దాడిలో ఇంటికి అమర్చిన అద్దాలు, కారు అద్దాలు ధ్వంసం చేశారని చెబుతున్నారు. అదే సమయంలో అక్కడ ఉన్న వైసిపి కార్యకర్తల 15 ద్విచక్రవాహనాలను, ఆటో అద్దాలను ధ్వంసం చేశారని ఆరోపిస్తున్నారు. పోలీసులు వచ్చి అక్కడి వారిని చెదరగొట్టడంతో వివాదం సద్దుమణిగింది.

వ్యక్తిపై దాడి

సోమవరప్పాడుకు చెందిన కొందరు ద్విచక్ర వాహనాలకు జెండాలు కట్టుకుని ర్యాలీగా వెళుతుండగా వీరభద్రపురం వద్ద వైసిపికి చెందిన కొందరు అడ్డుకున్నారు. ఈ క్రమంలో మాటామాటా పెరిగి ఘర్షణకు దిగడంతో సోమవారప్పాడు నుంచి వచ్చిన కొందరు టిడిపి కార్యకర్తలు వైసిపికి చెందిన వ్యక్తిపై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో సదరు వ్యక్తి తలకు గాయం కాగా ఆసుపత్రికి తరలించారు.

దొరసానిపాడులో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ

ద్వారకాతిరుమల : మండలంలోని దొరసానిపాడులో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఇరు గ్రూపుల వారు కొట్టుకున్నారు. విషయం తెలుసుకున్నా. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు గ్రూపులవారిని చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. సంఘటన స్థలం వద్ద పోలీసులను కాపలా ఉంచి కేసులు నమోదు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ద్వారకాతిరుమల ఎస్ఐ తెలిపారు.

నరసాపురం ఎంపీగా శ్రీనివాసవర్మ విజయం

2,76,802 ఓట్ల మెజారిటీ
వైసిపి ఎంపీ అభ్యర్థి ఉమాబాల రెండో స్థానానికి పరిమితం

ప్రజాశక్తి - భీమవరం

బిజెపి నరసాపురం ఎంపీగా భూపతిరాజు శ్రీనివాసవర్మ విజయం సాధించారు. 2,76,802 మెజార్టీతో గెలుపొందారు. వైసిపి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల రెండో స్థానానికి పరిమితం కాగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు మూడో స్థానంలో నిలిచారు. నరసాపురం పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో సుమారు 14 లక్షల మంది ఓటర్లు ఉండగా 12,23,317 ఓట్లు పోలయ్యాయి. దీనిలో బిజెపి ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మకు 7,07,343 ఓట్లు, వైసిపి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు 4,30,541 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి కెబిఆర్.నాయుడుకు 35,213 ఓట్లు పడ్డాయి. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 13,520 ఓట్లు పోలవ్వగా నోటాకు 7,677 ఓట్లు పడ్డాయి. మరో 1,177 ఓట్లు రిజెక్ట్ అయ్యాయి. బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మ ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి గూడూరి ఉమాబాలపై 2,76,803 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి శ్రీరాజుకు 6,014 ఓట్లు, జైభీమారావు భారత్ పార్టీ అభ్యర్థి ఒఎస్.కృష్ణకు 3,116 ఓట్లు, రిపబ్లిక్ ఇన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) అభ్యర్థి గంజి పూర్ణిమకు 1,649 ఓట్లు పడ్డాయి. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి లీలారామ్ నరేంద్ర మన్నేకు 930 ఓట్లు పడ్డాయి. ఇండిపెండెంట్ అభ్యర్థులు అడిపల్లి వీరవెంకటసుబ్బారావుకు 2,783 ఓట్లు, డి.ఆదినారాయణకు 1,007, జాస్తి ఆనంద్ చందులకు 2,726, ఉదుర్తి ప్రసన్నకుమార్‌కు 6,364, కేత శ్రీనుకు 3,145, జి.లక్ష్మణరావుకు 1,527, గొట్టుముక్కల శివాజీకి 1,384, మేడపాటి వెంకట వరహాల రెడ్డికి 5,969, తోలేటి రామ దుర్గాప్రసాద్‌కు 920, రుక్మిణికి 686 ఓట్లు పడ్డాయి. నవరంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లి రాజేష్‌కు 4,684, నవరంగా కాంగ్రెస్ పార్టీ బలగం నాయకర్‌కు 5,240 ఓట్లు పడ్డాయి.



ధ్రువీకరణపత్రం అందుకుంటున్న శ్రీనివాసవర్మ

కౌంటింగ్ కేంద్రం వద్ద పూర్తిస్థాయి బందోబస్తు



వట్లూరు సిఆర్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం వద్ద చెకింగ్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, సిటీ

వట్లూరులోని సిఆర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో చేపట్టిన ఏలూరు పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియకు ఉదయం నుంచి పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారు. వట్లూరు ఫ్లై ఓవర్ మీదుగా, మినీ బైపాస్ రోడ్డులో పూర్తిగా ట్రాఫిక్ నిలిపివేశారు. అటువైపుగా వెళ్లే వారిని దారి మళ్లించి వేరే మార్గాల గుండా పంపించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన పాస్ ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ సెంటర్‌లోకి అనుమతించారు. మీడియా వ్యక్తులను సైతం కౌంటింగ్ కేంద్రం గేటు వద్ద ఉండకుండా దూరంగా వెళ్లిపోవాలని పోలీసులు సూచించారు. పోటీ చేసే అభ్యర్థులను సైతం క్షుణ్ణంగా పరిశీలించి లోనికి పంపించారు. అభ్యర్థులకు మొబైల్ ఫోన్లు అనుమతించలేదు. వైసిపి ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి కౌంటింగ్ కేంద్రానికి రాలేదు. తెలుగుదేశం ఏలూరు అభ్యర్థి బడేటి చంటి, దెందులూరు అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ తమ గెలుపు ఖాయం అనుకున్న తర్వాత ఆలస్యంగా కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చారు. వైసిపి దెందులూరు ఎంఎల్ఎ అభ్యర్థి అబ్బయ్యచౌదరి తొమ్మిది గంటలకే కౌంటింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లిపోయారు. చింతమనేని ప్రభాకర్ లోపలికి వెళ్లే సమయంలో "చెక్ చేయాలి" అన్న పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్లు కూడా బయట ఇచ్చేసి వెళ్తుంటే ఇంకా ఏం చెక్ చేస్తారంటూ దురుసుగా మాట్లాడారు. ఉదయం నుంచి కార్యకర్తలు కేంద్రం వద్దకు రాకుండా జాగ్రత్త పడిన పోలీసులు సాయంత్రం మాత్రం చేతులెత్తేశారు. ఒక్కసారిగా తెలుగుదేశం కార్యకర్తలు కౌంటింగ్ కేంద్రం గేటు వద్దకు చేరడంతో పోలీసులు వారిని ఏమి చేయలేకపోయారు. అలాగే ఏలూరు నగరంలో కొందరు కార్యకర్తలు తెలుగుదేశం జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. మొత్తం మీద కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.



పోలవరంలో కర్ఫ్యూ వాతావరణం

పోలవరంలో కర్ఫ్యూ వాతావరణం

పోలవరం : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలవరం డిఎస్‌పి సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఐ మధుబాబు, ఎస్ఐ పవన్‌కుమార్ పోలవరంలో మంగళవారం పలుచోట్ల భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి పోలవరంలో ఏటిగట్టు సెంటర్, యడ్లగూడెం సెంటర్ పట్టిసీమ, గూటాల, కొత్త పట్టిసీమ, ఎల్ఎన్‌డి పేట గ్రామాల్లో సెంటర్ల వద్ద పోలీస్ బందోబస్తు పికెట్ ఏర్పాటు చేశారు. ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ సైరన్ వాహనాలతో గ్రామాల్లో పోలీస్ బీట్ నిర్వహించారు. ముందస్తు చర్యగా పోలవరం మెయిన్ సెంటర్లలో, బజార్లలో షాపులు వారపు సంతలో దుకాణాలు పోలీసులు మూయించివేశారు. మండలంలో మద్యం అమ్మకాలు జరగకుండా బెల్టు షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. 144 సెక్షన్‌ని పూర్తిస్థాయిలో అమలు చేశారు.